జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 6 జూలై 2025 పేజీలు : 10



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారి తరుణ్ పేర్కొన్నారు. శనివారం ఆయన నాంపల్లిలో మాట్లాడుతూ వర్షాకాలంలో చల్లటి గాలులు వీస్తాయని, ఆ గాలులతో జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమలను నిర్మూలించాలన్నారు.

# నిధులు గోల్‌మాల్!



- కొండమడుగు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం
- రూ.93 లక్షలకు లెక్కాపత్రం లేదు
- ఇందులో రూ. 41లక్షలు పూర్తిగా దుబారా
- బిల్లులు, ఎంబీ రికార్డుల్లేవు.. ఓచర్లు ఉండవు
- బిల్లు ఒకరి పేరుపై.. చెక్కు డ్రా చేసింది మరొకరి పేరుపై..
- 25 అనధికార నిర్మాణాలు.. అయినా చర్యల్లేవు
- డీఎల్‌పీవో నివేదికలో విస్తుపోయే నిజాలు

యాదాద్రి భువనగిరి

మేజర్ పంచాయతీ అయిన కొండమడుగు గ్రామ పంచాయతీ హైదరాబాద్ నగర సమీపంలోని ఓ శివారు గ్రామం. గ్రామ జనాభా ఆరువేలకు పైగానే ఉంటుంది. నగరానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి కూడా శరవేగంగానే జరుగుతోంది. పంచాయతీ ఆదాయం సుమారుగా రూ. 3 కోట్ల వరకు ఉంటుంది. అయితే గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ. 93 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం జరిగినట్లు డీపీవో విచారణలో తేలింది. ఈ నిధుల్లో రూ. 41 లక్షలు పూర్తిగా దుబారా జరిగింది. మరికొన్నింటికి బిల్లుల్లేవు..ఉన్నా బిల్లు ఒకరిపై చెక్కు డ్రా చేసేది మరొకరు. ఎంబీ రికార్డులు, ఓచర్లు సైతం లేవు. అంతేకాకుండా పంచాయతీ పరిధిలో అనధికార నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు కిమ్మనడం లేదు. రూ. 41లక్షలు దుబారా అంటే మామూలు విషయం కాదు. పంచాయతీలో ఆడిటింగ్ జరగలేదా..? జరిగితే నిధులు దుర్వినియోగమైన విషయం ఎందుకు బయటపడలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామ పంచాయతీలో రూ. 93లక్షలు దుర్వినియోగమయ్యాయి. ఈ విషయాన్ని సాక్షాత్తు డివిజన్ పంచాయతీ అధికారే విచారణ చేపట్టి విస్తుపోయే విషయాలను బయటపెట్టారు. మొదటి నుంచీ పంచాయతీలో ఎంబీ రికార్డులు లేవు.. బిల్లులు ఉండవు.. - మిగతా3లో

## ప్రపంచంలో యుద్ధాలకు అమెరికానే కారణం



- ప్రపంచ శాంతికి అమెరికా విఘాతం కలిగిస్తున్నది
- అమెరికా ఆదిపత్య వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది
- బిజెపి, కాంగ్రెస్ కార్పొరేట్ శక్తులకు మద్దతిస్తున్నాయి
- కమ్యూనిజం వల్లనే ప్రజల్లో చైతన్యం వస్తుంది
- యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్

## రాములోరి చెంత.... ట్రాన్స్ఫార్మర్ చింత తొలగించారు..!

పట్టణంలోని స్థానిక రెడ్డీకాలనీ 20వ వార్డు కోదండరామాలయం వద్ద సమస్యగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించే ప్రక్రియ ఎట్టకేలకు చేపట్టారు. గుడి ఎదురుగా గల ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు గురై గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుండగా.. ఆలయ నిర్వహా కులు పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ నాయకులకు పలుమార్లు విన్నవిం చుకున్నప్పటికీ ..



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోరువెచ్చని నీరు, వేడి ఆహారం తీసుకోవాలి**

**తడి చెత్త లేకుండా చూసుకోవాలి**

**నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారి తరుణ్**



నాంపల్లి,జులై,05(ప్రజాజ్యోతి):సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారి తరుణ్ పేర్కొన్నారు. శనివారం ఆయన నాంపల్లిలో మాట్లాడుతూ వర్షాకాలంలో చల్లటి గాలులు వీస్తాయని, ఆ గాలులతో జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమలను నిర్మూలించాలన్నారు. ముఖ్యంగా తడి చెత్త ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలకు ఆవాసంగా ఉండే నీటి నిల్వలు బకెట్లు, తొట్లల్లో నీటి నిల్వలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. గోరువెచ్చని నీరు, వేడి ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. వర్షాకాలం కావడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని వాటి బారిన పడకుండా సాయంత్రం కిటికీలు మూసివేయాలని,ఇళ్లలో మస్కిటో, దోమ తెరలను ఉపయోగించుకోవాలన్నారు. వైద్య బృందం గ్రామాలలో పర్యటిస్తారని ఎలాంటి వ్యాధులు ఉన్న పరీక్షించుకోవాలని అవసరమైతే వైద్యులని సంప్రదించాలని కోరారు.

# దళిత, గిరిజనవిద్యార్థులను అవమానపరిచిన ఆల్ఫా

**మాల విద్యార్థి సంఘం తీవ్రంగా ఆగ్రహం**

**యనపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**విద్యార్థులకు వెంటనే బుక్స్ యూనిఫామ్ షూస్ ఇవ్వాలని డిమాండ్**

**మాల విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకన్న**



**నల్గొండ జులై 4(ప్రజా జ్యోతి)** దళిత, గిరిజన విద్యార్థులను అవమానపరిచిన ఆల్ఫా స్కూల్ కరస్పాండెంట్ బాధని నరసింహా గౌడ్ పై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని చింతపల్లి వెంకన్న మాల విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా నలగొండ పట్టణంలోని ఆల్ఫా స్కూల్లో చదువుతున్న దళిత గిరిజన విద్యార్థులకు పుస్తకాలు షూస్ ఇవ్వకుండా వారికి ప్రత్యేక తరగతి కేటాయించి అవమానపరచడాన్ని మాల విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తుంది ఆయనపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు బెస్ట్ అవైలబుల్ పథకం రాష్ట్రం మొత్తం కొనసాగుతుందని ప్రభుత్వం పరంగా పాఠశాలల వారికి రావలసిన ఫీజు బకాయిలను సాకుగా చూపి ఈ పథకాన్ని నిర్వర్యం చేయాలని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు చూస్తున్నాయని అది మంచి పద్ధతి కాదని అన్నారు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి పథకాన్ని నిర్వర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న ఆల్ఫా స్కూల్ యజమాని బాధని నరసింహ గౌడ్ పై పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు దళిత గిరిజన విద్యార్థులకు సమాన విద్యను అందించకుండా ప్రభుత్వ అధికారులు వచ్చి అడిగినప్పుడు మాత్రం ఆయన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని మభ్యపెడుతూ విద్యార్థులను అవమానపరుస్తూ వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తూ వారి తల్లిదండ్రులను కూడా అవహేళనగా చులకనగా మాట్లాడి మీరు ఇక్కడ ఎక్కువ చేస్తే ఈ పిల్లలకు టి సి లు ఇస్తామని బెదిరిస్తున్నాడు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్న నల్లగొండ పట్టణ కేంద్రం రామగిరిలో గల ఆల్ఫా స్కూల్ యజమాని బాధని నరసింహ గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆయన మీద అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాల విద్యార్థి సంఘం తరఫున కోరారు.

# ప్రతిభ పురస్కారాలు అందించనున్న ఎమ్మెల్యే



**చండూరు/ మునుగోడు జులై 5 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును .ప్రభుత్వ బడుల్లో చదువుకు ప్రోత్సాహం కలిగించడానికి, ప్రభుత్వ పాఠశాల విద్య పై నమ్మకం పెంపొందించడానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పదవ తరగతి పరీక్షల్లో ఆయా పాఠశాలల్లో మొదటి స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం, నగదు బహుమతి తో పాటు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నేడు ఉదయం 11 గంటలకు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రోత్సాహాలు అందజేయనున్నారు. ఈ యొక్క పురస్కారాలు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రేబీస్ రాకుండా కుక్కలకు టీకాలు వేయించాలి



**నేడు శునకాలకు ఉచితంగా వేయనున్న యాంటీ రేబిస్ టీకాలు**

**తుంగతుర్తి, జులై 5,(ప్రజా జ్యోతి):** జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే భయంకరమైన వ్యాధులు రాకుండా ఉండేందుకు వాటికి టీకాలు వేయించాలని వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్ సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి ప్రాంతీయ పశువైద్యశాలలో నేడు పెంపుడు శోనకలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...కుక్కల ద్వారా వ్యాప్తి చెందే అతి భయంకర వ్యాధి రేబీస్ అని తెలిపారు. యాంటీ రేబీస్ టీకాను కోర్సు ప్రకారం కుక్కలకు వేయించాలని చెప్పారు. టీకాల కార్యక్రమం ఉదయం పది గంటలకు మొదలై పన్నెండు గంటలకు ముగుస్తుందని, ఈ అవకాశాన్ని శునకాల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఖో ఖో ప్రధాన కార్యదర్శిగా నాతి కృష్ణమూర్తి ఎన్నిక

**వారిని ఘనంగా సన్మానించిన ఎన్వైఎం సభ్యులు**



**ఆత్మకూర్ ఎం జూలై 5(ప్రజా జ్యోతి)** ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (2025- 2029) కు కొత్తగా ఎన్నికైె ఆఫీస్ బేరర్లుగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా తెలంగాణ రాష్ట్ర ఖో ఖో ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన నాతి కృష్ణమూర్తి వారు ఎన్నికైన సందర్భంగా శనివారం రోజున వారిని మరిదపూర్వకంగా కలిసి నేతాజీ యువజన మండలి తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్, గద్దం సతీష్ గౌడ్, క్రీడా కార్యదర్శి మధ నరేష్ లు పాల్గొనారు.

## కిసాన్ సెల్ నాయకుని మృతి.



**నడిగూడెం, జులై 5, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు తిప్పి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (80)గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూ త్కూరు వెంకటరెడ్డి , ఉపాధ్యక్షులు అలవాల రామారావు,సింగల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి , మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ సీఈవో ఏసయ్య, మాజీ ఎంపీపీ నేలమరి వెంకటమ్మ,సోషల్ మీడియా కన్వీనర్ వెంకన్న, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఆయన మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

# కోర్టులో తనిఖీలు నిర్వహించిన జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నాగరాజు

**మిర్యాలగూడ,జూలై05,( ప్రజాజ్యోతి):-** నల్లగొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నాగరాజు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కోర్టులను తనిఖీ చేశారు. తొలి సారి మిర్యాలగూడకు వచ్చిన ఆయనకు ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి, కోశాధికారి సాయికుమార్ లు మొక్క అందించి స్వాగతం పలికారు. సముదాయంలోని ఐదో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో, మూడో జూనియర్ సివిల్ జడ్జి, స్పెషల్ కోర్టులలో సెక్షన్లను, రికార్డులను, అదేవిధంగా న్యాయమూర్తుల నివాస గృహాలను పరిశీలించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను పరిష్కరించాలని కోరారు. కోర్టుల్లో పెండెన్సీ తగ్గించాలన్నారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో బార్



అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్, జీరాక్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు కరణం లింగయ్య, శ్రీనివాస్, బాలు, నాయుడు, ఎల్లయ్య, ప్రసాద్, ఎండి.ఇబ్రాహీం తదితరులున్నారు .

# ఉపాధి హామీ పనులపై ఎన్ఎల్ఎం టీం సభ్యులు తనిఖీలు

**నాంపల్లి,జులై,05(ప్రజాజ్యోతి):**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై శనివారం నాంపల్లి మండలంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలకు కేంద్రం నుండి వచ్చే నిధులను గ్రామపంచాయతీలో రికార్డులు తనిఖీలు చేశారు. అలాగే అమలయ్యే పనుల రికార్డులు క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పనులను పరిశీలించినారు. కేంద్రం నుండి అమలవుతున్న వితంతు, వికలాంగుల, వృద్ధాప్య పెన్షన్స్ పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకం నిధులచే నిర్మాణం చేసిన సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న నర్సరీలో మొక్కల పెంపకం ,వరద కట్టలు, పండ్లతోటల పెంపకం పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. శనివారం మధ్యాహ్నం నాంపల్లి పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖి బేటీ అయ్యారు. ఉపాధి కూలీ ఇందిరమ్మ ఇల్లు పెన్షన్ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా అమలవుతున్న పొదుపులు, జీవనోపాదుల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి



వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ జిల్లా టీమ్ సభ్యులు కేజీ. సలీం కుమార్, పిఆర్. సలీం మోహన్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్ కుమార్, ఏపీడి యామిని, ఎంపీడీవో పీవిఎస్ రామకృష్ణ శర్మ, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ గుంటుక వెంకటేశం, ఏపిఎం వినోద్ కుమార్ ,పిఎస్ వెంకటేష్, ఉదయ్, మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు.

**రామన్నపేట జూన్ 05 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు పూజారి గోపిచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి, కొత్తమాసు



మధుసూదన్ శోభారాణి, సోమ నరసింహ చారి ,కసిరెడ్డి ఇంద్రారెడ్డి ,కామిశెట్టి రాధా కిషన్, కోట సుధాకర్, వనం బిక్షం మణెమ్మ, భూసాని యాదగిరి వరమ్మ, మిరియాల వెంకటయ్య ,సాల్వేరు భాగ్యలక్ష్మి, బైరగోని రాజిక ,పోత్నాని జ్యోతి, బాలగోని కలమ్మ, శోభ, వోగే రాజేష్ సరిత, కనకాల శశిధర్ రెడ్డి, శివరాత్రి రమేష్, తడక మల్ల వేణు ,కానుకుర్తి దొంత యాదగిరి, రవ్వ పాండు, పెండెం శ్రీహరి,జిల్లా అశోక్, ఏలూరి శీను, పసునూరి ధనుంజయ, పున శ్రీను, సూర్య పెళ్లి చంద్రం, గంగుల మురళి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం

**- హాజరైన లీగల్ సెల్ సభ్యులు**



**రామన్నపేట, జూలై 05** ప్రజా జ్యోతి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్య సంస్థలు, ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె. కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులుగా గా కత్తుల వెంకన్న , భీమనపల్లి లింగస్వామి**





**నల్గొండ జూలై 4 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండలాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కట్టంగురు మండల అధ్యక్షుడు గా కత్తుల వెంకన్న ఉపాధ్యక్షునిగా గద్దపాటి యాదయ్య అలాగే గట్టుప్పల్ మండల అధ్యక్షునిగా భీమనపల్లి లింగస్వామి లను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని కత్తుల వెంకన్నకు, గద్దపాటి యాదయ్యకు భీమనపల్లి లింగయ్యకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కత్తుల వెంకన్న, భీమనపల్లి లింగయ్య లు మాట్లాడుతూ.. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరీలు బోగరి రామకృష్ణ, చిరుమర్తి ఉపేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం అడుగులు వేస్తూ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోయపర్తి లింగయ్య పందుల లక్ష్మణ్, అల్లుడు శీను ఎంకన్న మమత తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే టిడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

ఖాజా హామీదుద్దీన్

**మిర్యాలగూడ, జులై 05,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ను విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హామీదొద్దీన్ కోరారు. శనివారం ఐఎంఏ భవనంలో సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ పై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న



ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజు, సీనియర్ పాత్రికేయులు, నజీముద్దీన్, కందుల రాంప్రసాద్, నాగేందర్, నక్క శ్రీనివాస్, శ్యామ్, కొండలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**చిట్యాల జూలై 05(ప్రజా జ్యోతి)**బీ కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జరిపే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపిన సైకిల్ మోటార్ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆందోళన, పోరాటం చేస్తుంటే, ఉన్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు కు ఎనిమిది గంటల పని విధానాన్నికాదని,12 గంటల పని తీసుకు వస్తూ పెట్టుబడిదారులకు,బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు.సార్వత్రిక సమ్మె లో అన్ని జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,వివిధ యూనియన్ల నాయకులు నాగయ్య, ఎల్ల మారయ్య, తిరుపతి,ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, కోనేటి రాములు,రూపని ఇద్దయ్య,యం డి అజీజ్, కృష్ణ,జడల నర్సింహా, పంది నరేష్, నెలకంటి నర్సింహా,శంభయ్య, వెంకట్రామయ్య, కడగంచి అండాలు, గుడిసె లక్ష్మినారాయణ,బద్దుల రమేష్, బొడ్డు బాబురావు,లింగస్వామి, శంకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షులుగా గా కత్తుల వెంకన్న , భీమనపల్లి లింగస్వామి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**నల్గొండ జూలై 4(ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండలాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కట్టంగూరు మండల అధ్యక్షుడు గా కత్తుల వెంకన్న ఉపాధ్యక్షునిగా గద్దపాటి యాదయ్య అలాగే గట్టుప్పల్ మండల అధ్యక్షునిగా భీమనపల్లి లింగస్వామి లను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని కత్తుల వెంకన్నకు, గద్దపాటి యాదయ్యకు భీమనపల్లి లింగయ్యకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కత్తుల వెంకన్న, భీమనపల్లి లింగయ్య లు మాట్లాడుతూ.. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ



స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరీలు బోగరి రామకృష్ణ, చిరుమర్తి ఉపేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం అడుగులు వేస్తూ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోయపర్తి లింగయ్య పందుల లక్ష్మణ్, అల్లుడు శీను ఎంకన్న మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ.

**మునగాల జులై 5 (ప్రజా జ్యోతి):-** ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలో ముదిరాజ్ మత్స్య సహకార సంఘ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో, డీజే సప్పులతో ఊరేగింపుతో అమ్మవారికి బోనాలు చెల్లించి పంచామృతాలతో అభిషేకించారు. ఈ కార్యక్రమంలో మునగాల మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్,



మత్స్య సంఘ చైర్మన్ పిట్టల శ్రీను, కార్యవర్గ సభ్యులు సంఘ సెక్రటరీ వేట శివాజీ, కంటు శీను ,చింతకాయల సైదులు, చింతకాయల రమేష్ ,మామిడి రామయ్య ,చింతకాయల నాగరాజు, చింతకాయల శ్రీను, అల్లి నాగరాజు, అల్లి పాపారావు , బోయిన దామోదర్ ,మత్స్య సంఘ సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరికొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక ..

**మోతె జూలై 5(ప్రజాజ్యోతి)** సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో ఎమ్.ఆర్.పీ.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



గ్రామ అధ్యక్షుడిగా కంపాటి జానయ్య, ఉపాధ్యక్షుడిగా బొర్రా సునీల్, ఏర్పుల సాయికృష్ణను పలువురిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కుటుంబరావు మాట్లాడుతూ.సంఘం అభివృద్ధికి పని చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షుడు ఉప్పుల వీరస్వామి, బొల్లికొండ వెంకన్న,ఉప్పయ్య, జానయ్య,సందీప్, తదితర నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అథ్లెటిక్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా, జూలై5(ప్రజా జ్యోతి)** :రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత



పాఠశాల విద్యార్థి రమావత్ పవన్ కుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. గత నెల జూన్ 29న మేకల అభినవ్ స్టేడియం నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 600 మీటర్ల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనాడు.ఈనెల 5,6 తేదీలలో వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రపంచంలో యుద్ధాలకు అమెరికానే కారణం






ప్రపంచ శాంతికి అమెరికా విఘాతం కలిగిస్తున్నది
అమెరికా ఆదిపత్య వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది
బిజెపి, కాంగ్రెస్ కార్పొరేట్ శక్తులకు మద్దతిస్తున్నాయి
కమ్యూనిజం వల్లనే ప్రజల్లో చైతన్యం వస్తుంది
యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్

**సంస్థాన్ నారాయణపురం,**
**జులై 05, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ దేశాలలో యుద్ధాలకు కారణం అమెరికా సామ్రాజ్య వాద వ్యాపార ధోరణి నే కారణమని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రెండు రోజుల శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ అమెరికా తన వద్దనున్న ఆయుధాలను అమ్ముకోవడానికి, వ్యాపారాన్ని విస్తరించడానికి దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తుందని ఆరోపించారు. ఇప్పటికే 80 దేశాలలో అమెరికా సైనిక స్థావరాలను ఏర్పాటు చేసి ఆయా దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. తన వద్ద ఉన్న అనుబాంబులు బూచి చూపిస్తూ భయపెట్టిస్తున్నదన్నారు. ప్రపంచలో శాంతిభద్రతలకు అమెరికా బంగం కలిగిస్తుందని ఆరోపించారు. అమెరికా వంటి దేశాల ఆధిపత్య ధోరణిని ఎండగట్టడానికి ప్రపంచంలో పలు దేశాలలో ప్రజలు కమ్యూనిజాన్ని కోరుకుంటున్నారని వివరించారు. దేశంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలు కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్నాయని ఆరోపించారు. బిజెపి దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులలో ప్రిన్సిపాల్ గా జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత వ్యవహరించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసాచారి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, పిట్ట రాములు, కేసురెడ్డి యాదవ రెడ్డి, ఐతరాజు గాలయ్య, చింతకాయల నరసింహ, చాడా నరసింహ ,వర్గాల చంద్రశేఖర్ ,జెనిగెల నరసింహ, బొమ్మగోని శంకరయ్య, కుకుడాల మంగమ్మ ,కేశిరెడ్డి జయమ్మ, వెలిజాల గోపిక, సుదర్శన చారి, దొంతగోని అమరేందర్, శివశక్తి లాలయ్య, కర్నాల భిక్షం, కుక్కల అంజయ్య, బొడ్డుపల్లి లాలయ్య, దొంతగోని శంకరయ్య, చిలువేరు గాలయ్య, బొంగు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనికరం చూపని కాలేజీ పై చర్యలు చేపట్టాలంటూ

సబ్ కలెక్టర్ కు వినతి



**మిర్యాలగూడ, జులై 05,(ప్రజాజ్యోతి):** సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ మూడేళ్లుగా తిరుగుతున్న కనికరించని మీనా ఇంజనీరింగ్ కాలేజీ పై చర్యలు చేపట్టాలంటూ శనివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన కొలుకులపల్లి అఖిల కు తండ్రి చనిపోగా,తల్లి రోజువారి కూలీ అని అన్నారు. అఖిల ఇంటిదగ్గర ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వెళ్లిన మీనా కాలేజ్ కి చెందిన ఆర్కే రెడ్డి, ఆస్మా, పూజ అనువారు, అఖిలను మభ్యపెట్టి సర్టిఫికెట్లు తీసుకుని వచ్చారని, తన సర్టిఫికెట్లు తనకి ఇవ్వాలంటూ గత మూడు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ మహమ్మద్ అలీ కాళ్ళ మీద పడి వేడుకున్నా, కనికరం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు కూడా చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా కాలేజీ యాజమాన్యంపై చర్యలు చేపట్టి బీద విద్యార్థినికి సర్టిఫికెట్లు అందజేసేలా కృషి చేయాలని కోరారు.ఆయన వెంట మాల మానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

ప్రజా సంఘాల జిల్లా నాయకులు మడ్డి అంజిబాబు.



**పెన్ పహాడ్ మండలం జులై 5 (ప్రజా జ్యోతి):**.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను లేబర్ కోడును వ్యతిరేకిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మండల కేంద్రంలోని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పెన్ పహాడ్ మండలం చీదేళ్ళ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ప్రజాసంఘాల నాయకులు ముఖ్య అతిథిగా హాజరైన మడ్డి అంజిబాబు పాల్గొని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం గోపాల్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండమీది రాములు ఉపాధి హామీ మెట్లు మరియు కూలీలు గుడిపూరి గోపయ్య వెంకటేశ్వర్లు దేశగాని సోమయ్య బెల్లంకొండ గోపయ్య దేశగాని జయమ్మ కీర్తి వెంకటమ్మ దూదిపాల రవి బాల లింగమ్మ చందా లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన కన్నె కంటి వెంకటేశ్వర చారి.



**రామన్నపేట 05 ప్రజా జ్యోతి.** ఇటీవల నూతనంగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ని హైదరాబాదులో ఆయన నివాసంలో రామన్నపేట బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వర చారి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్కూరి భిక్షపతి కొమ్ము యాదయ్య నకిరేకంటి సుదర్శన్ కోనూరు సుధాకర్ గుండాల అంజయ్య రాజన్న రమేష్ భాస్కర్ వెంకటేష్ యాదవ్ కృష్ణమాచారి లింగస్వామి రవి హరిబాబు యాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం ధూపదీప నైవేద్యాలకు ఆర్థిక సహాయం.



**మునగాల జులై 5 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని శ్రీహరి హరసుత అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో గల షిరిడి సాయిబాబా మందిరంలో బాబా వారికి ప్రతినిత్యం ధూపదీప నైవేద్యానికి జూలకంటి వెంకటేశ్వర్లు-నాగలక్ష్మి దంపతులు నెలకు 15 వేల రూపాయల చొప్పున ఐదు నెలలకు గాను 75 వేల రూపాయలను అందజేసినట్లు దేవినేని సీతారామయ్య తెలిపారు. వారిని వారి కుటుంబాన్ని ఆ స్వామి చల్లగా చూడాలని వేడుకుంటూ, ప్రతి ఒక్కరూ తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని గుడికి అందజేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ,అదేవిధంగా రేపు అనగా 10వ తారీఖున జరిగే గురు పౌర్ణమి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి, అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం



**చిట్యాల జులై 05(ప్రజా జ్యోతి)**బీ చిట్యాల పట్టణంలో శనివారం నాడు నిర్వహించిన మొహర్రం (పీర్ల పండుగ) వేడుకలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కాసేపు దూల ఆడారు. అనంతరం మాట్లాడుతూ మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీక అని ముఖ్యంగా ముస్లింలు ఆనందంగా జరుపుకొని పండగని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నార్కట్పల్లి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య,పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న మల్లయ్య నాయకులు ఇబ్రహీం, బట్టు ఐలేష్, బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ,ఏర్పుల పరమేష్,బొబ్బిలి రామిరెడ్డి,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి చెంత.... ట్రాన్స్ఫార్మర్ చింత తొలగించారు..!

**మిర్యాలగూడ, జూలై 05,(ప్రజాజ్యోతి):** పట్టణంలోని స్థానిక రెడ్డీకాలనీ 20వ వార్డు కోదండరామాలయం వద్ద సమస్యగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించే ప్రక్రియ ఎట్టకేలకు చేపట్టారు. గుడి ఎదురుగా గల ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు గురై గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుండగా.. ఆలయ నిర్వాహకులు పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ నాయకులకు పలుమార్లువిన్నవించుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే బీఎల్ఆర్ దృష్టికి తీసుకువెళ్ళగా.. వారు వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు పూర్తి చేయించి వాడకంలోకి తీసుకువచ్చారని చెప్పారు. విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జీ గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి వెంకటరెడ్డి, జెర్రిపోతుల నగేష్, భాను, రఘు, శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకులు ఎలా ఇస్తారు

ఎంపీడీవో కు బిఆర్ఎస్ ఫిర్యాదు

సంస్థాన్ నారాయణపురం,



**జూలై 05, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ అధికారులు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతికి ఎలా వెళ్ళాయని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఎంపీడీవోను ప్రశ్నించారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపీడీవో కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేస్తున్నారని ఇంటి భూమి పూజ కార్యక్రమాలను వాళ్లే నిర్వహిస్తున్నారని ప్రభుత్వ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. అధికారులు చేయాల్సిన పనులను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్లు ప్రొసీడింగ్ కాపీలు కాంగ్రెస్ నాయకుల చేతికి అందజేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి, సోమనబోయిన లింగస్వామి, వలిగొండ యాదయ్య, కొప్పు రామకృష్ణ, మందుగుల సాయి, చిలువేరు శేఖర్, గుండుమల్ల రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దూపహడ్ గ్రామంలో చోరీకి యత్నం

చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి

పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు


చోరీకి పాల్పడిన వ్యక్తి మండల వాసిగా గుర్తింపు

**పెన్ పహాడ్ మండలం జూలై 05 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పత్తిపాక సైదులు ఇంటికి తలుపు గడియ పెట్టి సమీపంలోని గాల్ మిషన్ వద్దకు వెళ్ళగా తలుపు గడియ తీసి ఒక వ్యక్తి బీరువాను పగలగొట్టి చోరీకి పాల్పడగా అదే సమయానికి ఇంటికి విచ్చేసిన సైదులు గుర్తుతెలియని వ్యక్తిగా గమనించి పక్కా ఇంటిలో ఉన్న వారికి పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు చోరీకి పాల్పడిన వ్యక్తి మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. అతనిపై పత్తిపాక సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాదగిరి తెలిపారు.



# అనారోగ్యంతో గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి

**పెన్ పహాడ్ మండలం జూలై 5(ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో వృద్ధుడు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన వెన్న వెంకటరెడ్డి వయస్సు 58సం.లు అను అతను మృతి చెందినట్లు పెన్ పహాడ్ ఏఎస్ఐ రాములు తెలియజేశారు. వివరాలలోకి వెళితే, కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆ బాధ తాళలేక శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో తన ఇంటిలో ఎవరికి కనబడకుండా గడ్డి మందు తాగి బయటికి వచ్చి తన భార్య అయిన పద్మకు చెప్పగా వెంటనే వారందరూ కలిసి వేంకట రెడ్డిని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ శనివారం వెంక రెడ్డి చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు మరణించినాడని అతని కుమారుడు నవీన్ రెడ్డి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా ఏ ఎస్ ఐ టి రాములు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.



# పంచాయతీ నిధులు గోల్‌మాల్..!

-మొదటిపేజీ తరువాయి

ఓచర్లు సమర్పించరు.. ఉన్నా బిల్లులు ఒకరి పేరు మీద.. చెక్కుల్లో మరొకరి పేరు.. పాత బిల్లులతో డబ్బులు డ్రా.. అనవసర ఖర్చులు.. ఇదీ పంచాయతీ సిబ్బంది పనితీరు. అలాగే అనధికార నిర్మాణాలు అడ్డగోలుగా చేపడుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టకుండా కిమ్మనకుండా ఉంటున్నారు. బీబీనగర్ మండలంలోని కొండమడుగు మేజర్ గ్రామ పంచాయతీ. సుమారు 6 వేల జనాభా ఉంటుంది. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాదా పు రూ. 2 నుంచి రూ. 3 కోట్ల ఆదాయం ఉంటుంది. అయితే అడిషనల్ కలెక్టర్ ఈ ఏడాది ఫిబ్రవరి 28న కొండమడుగు పర్యటన సందర్భంగా ఓ వ్యక్తి ఆ గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. దీంతో అడిషనల్ కలెక్టర్ గ్రామ పం చాయతీకి వచ్చిన నిధులు, ఖర్చు, నిధులపై విచారణ చేపట్టాలని డీపీవోను ఆదేశించారు. దీంతో భువనగిరి డివిజనల్ పంచాయతీ అధికారి సదరు గ్రామ పంచాయతీకి వెళ్లి విచారణ చేపట్టారు. ఇందులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు దుర్వినియోగమైనట్లు తేలింది. సదరు విచారణ నివేదికను ఉన్నతాధికారులకు డీఎల్‌పీవో అందజేశారు.

**రూ. 41లక్షల దుబారా ఖర్చు..**

తెలంగాణ గ్రామ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం నిబంధనలు పాటించకుండా వివిధ నిధుల నుంచి గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో బిల్లులు, ఓచర్లు, ఎంబీలు లేకుండా రూ. 52 లక్షలు చెల్లించారు. ఇక రూ. 41 లక్షల దుబారా ఖర్చు చేసినట్లు నిర్ధారణ అయింది. ఇందులో 2022-23లో 20.7లక్షల నిధు లు చెల్లించగా, ఇందులో బిల్లులు, ఓచర్లు, ఎంబీలు లేకుండా రూ. 16.5 లక్షలు చెల్లించగా, రూ. 42 లక్షలు దుబారా ఖర్చు చేశారు. 2023-24లో మొత్తం రూ. 29.4లక్షలు, 2024-25లో రూ. 43 లక్షలు ఖర్చు చేసినట్లు విచారణలో తేలింది. కొన్ని సందర్భాల్లో పాత బిల్లులు పెట్టి డబ్బులు డ్రా చేయడం విశేషం. మస్టర్ రోల్ పంచాయతీ కార్యదర్శి సంతకంతో అటెస్ట్ చేయలేదు. అక్విటెన్స్ రిజిస్టర్ మెయింటెయిన్ చేయలేదు. బిల్లులు, చెక్కులకు సరిపోలడం లేదు. బిల్లులు లేకున్నా కొటేషన్ ఆధారంగా చెక్కులు ఇచ్చారు. కాంపిటెంట్ అథారిటీ అనుమతి లేకుండా గ్రామ పంచాయతీకి ఫర్నిచర్ కొనుగోలు చేశారు.

**డబ్బులు రికవరీ అయ్యేనా..?**

గతంలో కేసీఆర్ హయాంలో కొత్తగా తెలంగాణ గ్రామ పంచాయతీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే.. సదరు సెక్రటరీ నుంచి రికవరీ చేయాలనే నిబంధనలు ఉన్నాయి. కొండమడుగులో ఏకంగా రూ. 41లక్షలు దుబారా చేయడం అంటే మామూలు విషయం కాదు. పంచాయతీలో ఆడిటింగ్ జరగలేదా..? ఒకవేళ జరిగినా నిధులు దుర్వినియోగమైన విషయం ఎం దుకు బయట పడలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త చట్టం ప్రకారం సదరు బాధ్యుల నుంచి డబ్బులు రికవరీ చేస్తారా..? లేదా..? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఇక్కడ పనిచేసిన ఎంపీవో పర్యవేక్షణా లోపం వల్లే దుబారా ఖర్చు జరిగినట్లు విచారణలో తేలింది. మరోవైపు ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినా ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఉన్నతాధికారులు చర్యలకు వెనుకాడినట్లు తెలిసింది.